

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

గురువారం 26 డిసెంబర్ 2024 3 పేజీలు




## లోక రక్షకుడు ఏసుక్రీస్తు....

# పాపాల పరిహారం కోసం మానవతారిగా

### - ఘనంగా క్రిస్మస్ వేడుకలు.. భక్తులతో కిటకిటలాడిన చర్చీలు..






**సూర్య, ఆర్మూర్ ప్రతినిధి.**

మానవులు చేసిన పాపాల పరిహారం కోసం ఏసుక్రీస్తు మానవతారీగా భూలోకానికి వచ్చాడని దీంతో క్రైస్తవులు ఏసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని ఘనంగా క్రిస్మస్ పండుగ వేడుకలను జరుపుకున్నారు. ఫార్మర్ పట్టణంతోపాటు బాల్కొండ ఆర్మూర్ నియోజకవర్గం క్రిస్మస్ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఏసుక్రీస్తు మానవాళి రక్షణ కోసం చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ఆర్మూర్ డివిజన్ పరిధిలోని ఆయా చర్చిలలో క్రైస్తవులను ద్దేశించి పలువురు పాస్టర్లు ప్రసంగించారు. ఆర్మూర్ పట్టణంలోని సిఎస్ఐ సెయింట్ పీటర్స్ చర్చి లో బుధవారం రెవరెండ్ డాక్టర్ మన్నే శ్రీనివాస్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవుల ఉద్దేశించి ప్రసంగించారు. ఏసుక్రీస్తు ప్రభువు మానవుల రక్షణ కోసం మానవతారిగా లోకానికి దిగివచ్చాడని పేర్కొన్నారు. దేవుడు తన తాను తగ్గించుకొని పశువుల పాకలో జన్మించిన విషయాలను బైబిల్ ఆధారంగా రుజువులను వివరించాడు. ఏసుక్రీస్తు జన్మించిన సమయంలో ఆకాశంలో తోకచుక్క అవతరించిన తీరును భక్తులకు ఉద్బోధించారు. ఏసుక్రీస్తు ముప్పది మూడున్నర సంవత్సరాల కాలం పాటు (మిగతా 2లో)





## ప్రపంచానికి శాంతిని ప్రబోధించిన

# శాంతి దూత ఏసుప్రభువు

### - రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి

**సూర్య బ్యూరో కామారెడ్డి**

సమాజానికి శాంతి ప్రేమను ప్రబోధించిన శాంతి దూత దైవ కుమారు యేసుక్రీస్తు బోధనలు మానవాళికి మార్గదర్శకులుగా నిలిచారని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం క్రిస్మస్ వేడుకల్లో కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో నిర్వహించిన క్రిస్మస్ పండుగ లో పాల్గొని మాట్లాడారు. బాన్సువాడ పట్టణంలోని చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, క్రిస్టియన్ సోదర (మిగతా 2లో)



## నాగన్న మెట్ల బావిని సందర్శించిన

# కామారెడ్డి మున్సిపల్ ఛైర్మన్

**సూర్య లింగంపేట్**

కామారెడ్డి జిల్లాలింగంపేట మండల కేంద్రంలో నాగన్న బావిని బుధవారం కామారెడ్డి జిల్లా మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు భు అంతర్ భాగంలో ఐదు అంతస్తులతో నిర్మించిన చరిత్రక కట్టాడన్ని (మిగతా 2లో)



# సైబర్ నేరగాళ్ల వలలో ఎల్లంపేట వాసి

### - రెండు లక్షల 75 వేలు మాయం

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలంలోని ఎల్లంపేట గ్రామానికి చెందిన భూక్య సంతోష్ సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకున్నాడని మాచారెడ్డి ఎస్సై అనిల్ కుమార్ మేము కూడా తెలిపారు. సైబర్ నేరగాళ్లు రోజురోజుకు రెచ్చిపోతూ ఏదో ఒక రకంగా తమ పంతాలను మార్చుకొని వివిధ రకాలుగా ప్రజలను మోసం చేస్తూ సైబర్ (మిగతా 2లో)



# లోక రక్షకుడు ఏసుక్రీస్తు...పాపాల పరిహారం కోసం మానవతారిగా

(మొదటి పేజి తరువాయి)

ఈ లోకంలో జీవించి అనేక బోధలు చేసి పలువ ౹రిని సక్రమమైన మార్గంలో నడిపించిన విషయా లను వివరించారు. దేవుని యందు భయభక్తులు కలిగి ఆయన చూపిన మార్గంలో నడుస్తే జీవితం సార్థకమవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భ ంగా క్లారిటీ సభ్యులు ఆలపించిన గీతాలు ఆకట్టు కున్నాయి. క్రిస్మస్ పర్వదినం సంద´ర్భంగా రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ క్రైస్తవులు రాష్ట్రంలో సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్రైస్తవుల పక్షాన నిలుస్తుందని అన్నారు. కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజక వర్గం ఇన్చార్జ్ వినయ్ కుమార్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. దేవుడు చేసిన మేలులను మరవ కుండా ఆయన చూపిన మార్గంలో నడవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్రైస్తవుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని అన్నారు. ఆర్మూర్ ప్రాంతంలో నెలకొని ఉన్న సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో చర్చ్ కమిటీ సభ్యులు విజయలక్ష్మి సుందర్ రాజ్, నవనీత రాజ్, శంకర్ ప్రశాంత్, రంజిత్, గ్రేస్ నిర్మల, రత్న బెన్నెట్, సంఘ పెద్దలు జెస్సిరాజ్, డాక్టర్ జి జి రామ్, నిర్మల హృదయ, మధు పరిమళ వాణి, అంబుజా కిరణ్, కాంగ్రెస్ పార్టీ నాయ కులు అబ్దుల్ రహీం, పండిత్ పవన్, శాల ప్రసాద్, బండ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# నాగిరెడ్డి పేట్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు.

## - చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు. - ఏసుక్రీస్తు బోధనలతో, ఆరాధనలతో మార్మోగిన చర్చిలు

**సూర్య , నాగిరెడ్డిపేట్**



నాగిరెడ్డి పేట్ మండలంలోని వివిధ గ్రామాలలో లోక రక్షకుడైన ఏసుక్రీస్తు పుట్టిన రోజు క్రిస్మస్ పండుగ వేడుకలను బుదవారం క్రైస్తవ సోదరులు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా మండల కేంద్రంలోని చర్చిలతో పాటు, మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న చర్చిలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండల కేంద్రంలోని సిఎస్ఐ చర్చి తో పాటు, హెూలీ ల్యాబ్ చర్చిలలో దైవ భక్తి గీతాలు, కీర్తనలు ఆలాపించి ప్రత్యేక ప్రార్థనలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాస్టర్లు ఏసుక్రీస్తు జన్మదిన విశిష్టతను వివరించారు. ఆయా చర్చలలో చర్చి ఫాదర్లు ఏసుక్రీస్తు బోధనలను భక్తులకు తెలియపరిచారు. ప్రేమ, దయ కలిగిన కరుణా మయుడైన ఏసు క్రీస్తు చూపిన సన్మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని కోరారు. మండల కేంద్రం లోని గోపాల్ పేట్ చర్చిలో పాస్టర్ పాల్ సుధాకర్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా ఆయా చర్చలలో కేక్ లను కట్ చేశారు. నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. దేశంలోనే ప్రసిద్ధి చెందిన మెదక్ క్యాథడ్రల్ చర్చికి మండలంలోని వివిధ గ్రామాల క్రైస్తవులు, ప్రజలు కుల మతాలకతీతంగా వెళ్లి చర్చిని సందర్శించి ప్రార్థనలు జరిపారు.కుల మతాలక ˇతీతంగా క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు

**సూర్య -నవీపేట్**



మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని క్రిస్మస్ వేడుక లను భక్తిశ్రద్ధలతో అత్యంత వైబ ˇవంగా జరుపుకున్నారు. ఉదయమే క్రైస్తవ సోదరులు చర్చికి చేరుకొని ప్రార్థనలు చేస్తూ క్రీస్తు నామాన్ని స్పందించారు. నాగేపూర్ సిఎస్ఐ చర్చిలో దైవ సేవకులు రెవరెండ్ సుధాకర్ ప్రజలందరిపై దేవుని దీవెనలు ఉండాలని ప్రార్థనలు నిర్వహించి కేక్ కట్ చేశారు. అనంతరం పాస్టర్ సుధాకర్ మాట్లాడుతూ.. సమస్త మానవాళి కోసం పశువుల పాకలో జన్మించాడని. క్రీస్తు జననం గురించి బోధించారు. త్యాగము ప్రేమ, కరుణ, గొప్పతనాన్ని ఏసుక్రీస్తు తన బోధనల ద్వారా విశ్వ మానవాళికి అందించారన్నారు. క్రీస్తు అనుసరించిన మార్గం ఎంతో ఆదర్శమని తెలిపారు. అనంతరం క్రైస్తవ సోదరులు ఆత్మీయంగా ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## రామేశ్వర్ పల్లిలో మాజీ ప్రధాని జయంతి వేడుకలు

**సూర్య- బిక్కనూర్**



దేశ మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ అటల్ బిహారి వాజ పేయి శత జయంతిని పుర స్కరించుకొని మండలంలోని రామేశ్వర్ పల్లిలో బిజెపి నాయకులు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిజెపి అధ్యక్షుడు సింగిరెడ్డి విలాస్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డిగారి రమేష్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు నాగర్తి నరేందర్ రెడ్డి, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు జయపాల్ రెడ్డి,మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు కడారి రాకేష్,బుత్ అధ్యక్షులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఇసన్నపల్లిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని ఇసన్నపల్లి గ్రామ ంలో క్రీస్మస్ పర్వదినాన్ని బుధ వారం క్రైస్తవులు ఘనంగా జరుపు కున్నారు. గ్రామంలో ఉన్న యెబ్రో న్ చర్చిలో కేకు కట్ చేసి సంబురాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫాస్టర్ బర్నాబాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చారు. అంతకుముందు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పంపించిన కేకును కాంగ్రెస్ పార్టీ నాయకులు చర్చిలో కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయ కులు అంజగౌడ్,సత్యగౌడ్, యాదగిరి,దినకర్, సుధాకర్, చిన్న సుధాకర్, కొండల్, స్టివన్, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ మండల అధ్యక్షులు తిరుమలస్వామి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేసిన బిజెపి నాయకులు

**సూర్య- బిక్కనూర్**

దేశ మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ అటల్ బిహారీ వాజపేయి శత జయంతిని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. అనంతరం ఆస్పత్రి ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకు ముందు స్థానిక సినిమా టాకీస్ చౌరస్తా వద్ద వాజపేయి చిత్రపటా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమ ంలో బిజెపి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కాటిపల్లి భాస్కర్ రెడ్డి, మండల అధ్యక్షులు ఉప్పరి రమేష్, ప్రధాన కార్య దర్శి అతేల్లి తిరుమలేష్, నరేందర్ రెడ్డి,కిసాన్ మోర్చా అధ్యక్షులు జైపాల్ రెడ్డి,మహిళా మోర్చా అధ్యక్షురాలు మాలె లక్ష్మి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కడారి రాకేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిగారి రమేష్ రెడ్డి, నాయ కులు బల్ల బల్ లింగం, నరేందర్,( పవీణ్, లింగారెడ్డి,విలాస్ రెడ్డి, రంజిత్ కార్యకర్తలు పాల్గొన్నారు

## 5 రోజులపాటు నవీపేట్ ప్రధాన రైల్వే గేట్ మూసివేత..

**సూర్య-నవీపేట్**



మండల కేంద్రంలో గల ప్రధాన రైల్వే గేటు(లెవెల్ క్రాసింగ్)ను ఐదు రోజులపాటు మూసివేస్తున్నట్టు దక్షిణ మధ్య రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలో గల ప్రధాన రైల్వే గేట్(లెవెల్ క్రాసింగ్) మరమ్మత్తులు చేపడుతున్న సంద´ర్భంగా ఈనెల 6వ తేదీ నుండి 30వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు రైల్వే గేటు(లెవెల్ క్రాసింగ్) ఓవర్ హలింగ్ పనుల అత్యవసర మరమ్మత్తుల నిమిత్తం మూసివేయబ డుతుందని తెలిపారు. కావున ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా రాకపోకలు జరపాలని సూచించారు. నవీపేట్ నుండి నిజామాబాద్ వెళ్లే వాహనదారులు కమలాపూర్, మహంతం, మోకాన్ పల్లి, గుండారం ద్వారా అలాగే నిజామాబాద్ బాసర్ వాహనదారులు కళ్యాపూర్, సాటాపూర్, తాడిబిలోలి, ఫకీరాబాద్ మీదుగా రాకపోకలు సాగించాలని సూచించారు.

# ప్రపంచానికి శాంతినీ ప్రబోధించిన శాంతి దూత ఏసుప్రభువు

(మొదటి పేజి తరువాయి)

సోదరీమణులు పాల్గొన్నారు.క్రిస్టియన్ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శు భాకాంక్షలు తెలిపారు.భారతదేశం భిన్న మతాల, కులాల సమూహం అని అన్నారు.మన ఆచారాలను గౌరవిస్తూ, ఇతరుల ఆచారాలను కూడా గౌరవించడం మానవత్వం.సమాజానికి శాంతి, ప్రేమను ప్రభోదించిన శాంతి దూత దైవకుమారుడు యేసు క్రీస్తు బోధనలు మానవాళికి మార్గదర్శ కాలు అని తెలియజేసారు.ఎలాంటి ప్రకృతి వైపరీత్యాలు లేకుండా శాంతి, సామరస్యాలను పాటిస్తూ సమస్త మానవాళికి సుఖ, శాంతులను అందిం చాలని ఏసు క్రీస్తు ప్రభువును కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రో కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు అంజిరెడ్డి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## నాగన్న మెట్ల బావిని సందర్శించిన కామారెడ్డి మున్సిపల్ చైర్మన్

(మొదటి పేజి తరువాయి)

సందర్శించడం సంతోషంగా ఉందన్నారు. చరిత్రక కట్టడాలను పునర్నిర్మాణం చేసి పూర్వ వైభవం తీసుకొచ్చి భవితరాలకు అందించడం కోసం కృషి చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు.రానున్న రోజుల్లో పర్యాటక కేంద్రంగా లింగంపేట మారుతోందన్నారు.నాగన్న గారి మెట్ల బావి గురించి స్థానిక కాంగ్రెస్ నాయకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.మొదటిసారిగా మెట్ల బావిని సందర్శించడానికి వచ్చిన మున్సిపల్ చైర్మన్ గడ్డం ఎందుకు ప్రియకు శాలువ కప్పి కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో లింగంపేట్ మండల అధ్యక్షులు బుర్ర నారా గౌడ్, లింగంపేట్ టౌన్ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్, నగేష్, మండల యూత్ అధ్యక్షులు రాజు,సమన్వయ కమిటీ సభ్యులు వంజరి ఎల్లమయ్య, ఎదుల్, అశోక్, అట్టెం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్, మండల నాయకులు,కౌడ రవి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ల వలలో ఎల్లంపేట వాసి

(మొదటి పేజి తరువాయి)

నేరాలకు పాల్పడుతున్నారు. తాజాగా ఈ సంఘటన సైబర్ నేరగాళ్ల మోసాన్ని మరొకసారి రుజువు చేసింది. మండలంలోని ఎల్లంపేట గ్రామానికి చెందిన భూక్య సంతోష్కు తన ఫోన్లోని ఫేస్బుక్లో పార్సల్ వచ్చిందంటూ మెసేజ్ వచ్చింది .మెసేజ్ లో ఇంగ్లాండ్ దేశానికి చెందిన 16000 పౌండ్స రూపాయలను పంపిస్తున్నామని నమ్మబలికి బుక్య సంతోష్ అనే బాధితుడు నుండి సైబర్ నేరగాళ్లు 275,500 రూపాయలను కాజేశారు . సంతోష్ డబ్బులను పంపిన తర్వాత ఎలాంటి గిఫ్ట్ పార్సిల్ లేకపోగా ఫోన్ నెంబర్ స్విచ్ ఆఫ్ రావడంతో తను మోసపోయానని తెలుసుకున్నాడు .
అనంతరం 1930 కి మాచారెడ్డి ఎస్ఐకు ఫిర్యాదు చేసినట్లు మాచారెడ్డి ఎస్ఐ అనిల్ తెలిపారు ఇకనైనా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరస్తులు ఎన్నో రకాలుగా ఆధార్ కార్డు, బ్యాంకు ఓటీపీ ,వాహనాల కొనుగోలు, ఓఎల్ఎక్స్ మరియు గిఫ్ట్ పార్సిల్స్ ఇలాంటి ఎన్నో ఆశ చూపి మోసం చేయడానికి ప్రయత్నిస్తారని ఇలాంటి మాటలను ప్రజలను నమ్మకూడదన్నారు కావున ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ఏదైనా అనుమానం వస్తే ఎప్పటికప్పుడు సైబర్ నేరగాళ్ల వ్యవహార విషయాలను పోలీసుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపాడు.

## భగవద్గీత ప్రబోధాలు చేసిన ఆంజనేయ శర్మ

**సూర్య కామారెడ్డి**

గంగవరం ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో బ్రాహ్మణోత్ములు పదిమంది పూజారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో కృష్ణానంద స్వామి వారు శ్రీరామ కోటి జపాలికితే ప్రచారకులు తెలంగాణ సాధు పరిషత్ ప్రచార కార్యదర్శి కృష్ణానంద స్వామి వారు భగవద్గీత ప్రబోధలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగవద్గీత చదివినట్లయితే వచ్చే లాభాల గురించి ప్రత్యేకంగా వివరించారు మనిషి జీవితంలో జీవిత చరమాంకంలో సాధించవలసిన అంశాల గురించి ప్రత్యేకంగా బోధించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నూతన పూజారులు భక్తులు ఇతరులు పాల్గొన్నారు.



# ముగిసిన మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవాలు

## భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం హుండీ ఆదాయం-80వేలు

**సూర్య కామారెడ్డి**



పట్టణంలోని దేవునిపల్లి మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవాలు బుధవారంతో ముగిశాయి. చివరి రోజు జనాలతో చక్రతీర్థం, జాతర జనాలతో కిక్కిరిసిపోయింది. వీడిసి అధ్యక్షుడు గూడెల్లి గంగారం మాట్లాడుతూ దేవునిపల్లి మల్లన్న కళ్యాణోత్సవాల్లో భాగంగా ఐదు రోజులపాటు నిర్వహించిన జాతర ఆదాయం లెక్కింపు బుధవారం రోజు చేయడం జరిగిందని తెలిపారు. అగ్నిగుండాల, ఒడిబియ్యం, కళ్యాణ కట్నాలు, హుండీ, వేలంపాట ద్వారా వచ్చిన ఆదాయం రూ.80,682/- సమకూరిందన్నారు. అనంతరం మధ్యాహ్నం 3,000 మందికి విడిసి ఆధ్వర్యంలో భక్తులకు, చుట్టుపక్కల గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు బిజెపి సీనియర్ రాష్ట్ర నాయకులు డా.పైడి ఎల్లారెడ్డి, కుంటా లక్ష్మారెడ్డి, బండారి నరేందర్ రెడ్డి, విపుల్ జైన్, మనోహర్ రెడ్డి,రాజు పాటిల్,నంది వేణు,కాసర్ల రవీందర్, దోమకొండ ఎస్సై ఆంజనేయులు, కౌన్సిలర్ పోలీసు కృష్ణాజీ రావులు దర్శించుకున్నారు. కాకతీయుల కాలం నుండి ఆలయంలో నిరంతరాయంగా మల్లికార్జున స్వామి పూజలందుకోవడం గొప్ప విషయమని వారు కొనియాడారు. చివరగా మల్లికార్జున స్వామి మేడాలమ్మ,గొల్ల కేతమ్మల నాగవెల్లి కార్యక్రమాన్ని ఒగ్గు కళాకారులు పట్నాలు వేసి మల్లన్న కళ్యాణోత్సవాలను ముగింపు చేశారు. ఈ కార్యక్రమంలో వీడిసి ఉపాధ్యక్షులు వంగ రాహుల్ ,నిట్టు లింగారావు ,ప్రధాన కార్యదర్శి ద్యావరి నవీన్,కోశాధికారి నాగల్ల స్వామిదోని, విడిసి కార్యవర్గం మీసాల నవీన్, చాకలి రమేష్, బోడోల్ల రాజేందర్, పెద్దోళ్ల శశిధర్ రావు,మీసాల శ్రీను, మోత్కూరు నరేష్,గొల్ల సాయిరాం యాదవ్, అవుసుల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ బూత్ అధ్యక్షుడిగా రాజు ఎన్నిక

**సూర్య రాజంపేట**



కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఆదేశాల మేరకు రాజంపేట మండలంలో పొందుర్తి గ్రామ బీజేపీ కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 154 బూత్ అధ్యక్షుడిగా రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కుంటా లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి సంపత్ రెడ్డి బూత్ అధ్యక్షుడిని శాలువాతో సన్మానించారు..

## నూతన వధూవరులకు పుస్తేమట్టేల వితరణ

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం చుక్కాపూర్ గ్రామంలో పాప గారి ఇందిర ,ఎల్లయ్య కుమార్తె భవాని వివాహానికి కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మినుకురి బ్రహ్మానందరెడ్డి పుస్తేమెట్టెలను బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఆడపిల్ల పెండ్లికి సహాయం చేయడం చాలా సంతోషంగా ఉందని అలాగే నూతన వధూవరులు కలకాలం పిల్లాపాపలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఇందూరి నరేష్ గౌడ్, శేఖర్ గౌడ్, శివయ్య పల్లి దేవరాజ్, దేవొళ్ళ చరణ్ గౌడ్,శివ్వగారి నర్సింలు, అక్కి బాలరాజు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

### భాజపా నాయకుడి కుటుంబ సభ్యులను

## పరామర్శించిన మాజీ శాసనసభ్యులు

**సూర్య, బీర్కూర్**



బీర్కూరు మండలం రైతు నగర్ గ్రామ బిజెపి నాయకుడు వీరయ్య చౌదరి గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన చిత్ర పటానికి మాజీ శాసనసభ్యులు యేండల లక్ష్మీనారాయణ నివాళులు అర్పించి సంతాపం తెలియచేసాడు. కుటుంబ సభ్యులను పరామర్శించి బాధిత కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు. ఆయన వెంట బీర్కూరు మండల స్థానిక నాయకులు మరియు బాన్సువాడ నాయకులు ఉన్నారు.

## మున్నూరు కాపు యువజన కార్యవర్గం ఎన్నిక

**సూర్య, బీర్కూర్**



బీర్కూర్ మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో మున్నూరు కాపు యువజన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా కర్ణం శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా కొట్టే వెంకటి, కార్యదర్శిగా కర్కగణేష్, సహాయ కార్యదర్శిగా, కొట్టే ఆకాష్ సోషల్ మీడియా కన్వీనర్ గా కొట్టే సునీల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన నూతన అధ్యక్షునికి పలువురు గ్రామ యువకులు అభినందించారు.

## కామారెడ్డిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### - భారీగా పాల్గొన్న మహిళలు పిల్లలు

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లాలో పట్టణంలో గల చర్చలన్నీ విద్యుత్ విద్యుత్ అలంకరణతో ఘనంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించుకున్నారు. కామారెడ్డి పట్టణంలోని సియస్ ఐ చర్చ్, రామారెడ్డి రోడ్ లోని ఫిలాదేల్ఫియాచర్చ్, కల్వరి మందిరం, హోసన్నా మందిరం, హోసన్నా సన్నిధి చర్చ్ లలో బుధవారం ఉదయం నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఆయా చర్చలలో మహిళలు పురుషులతో పాటు పిల్లలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ సందర్భంగా చర్చి పాస్టర్లు ఫాదర్స్ పాటలతో సందేశాలతో చర్చిలన్నీ క్రిక్కిరిసి పోయాయి. అన్ని చర్చిలలో భారీ సంఖ్యలో మహిళలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. చర్చిలో జోసఫ్ కిషోర్, సెక్రటరీ ఎ.అమోస్, ఎ.దయాకర్,ఎ ఆనంద్,ఏసురత్నం, కల్వరీ మందిరంలో సామ్యూల్ పాస్టర్, పాస్టర్ సైమన్.టీ,డానియల్ యిర్మీయా,ఇజ్రాయల్,విజ్రా పాల్గొన్నారు. ఫిలాదేల్ఫియా చర్చి లో పాస్టర్ కె.జాషువా తోపాటు హోసన్నా మందిరంలో శ్రీనివాస్, పాల్, తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తా

**సూర్య- బిక్కనూర్**



జిల్లాలోని గ్రంథాలయాలను అభివృద్ధి చేస్తానని, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి చెప్పారు. బుధవారం పాల్వంచ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లాలో గ్రంథాలయాలలో నెలకొన్న సమస్యలను వివరించారు. జిల్లాలోని అన్ని గ్రంథాలయాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సమరసింహారెడ్డి నాయకులు పాల్గొన్నారు

## పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఏసిపి

**సూర్య, భీమ్‌గల్**



భీమ్‌గల్ పోలీస్ స్టేషన్ నీ ఆర్మూర్ ఏసిపి వేంకటేశ్వర్ రెడ్డి తనిఖీ చేశారు. వార్షిక తనిఖీలో భాగంగా స్టేషన్ ఆవరణ పరిశీలించి,నమోదు అయిన కేసులకు సంబంధించి రికార్డులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సి.ఐ పి.నవీన్, ఎస్సై,నవీన్, ఏఎస్సై అబ్దుల్ సత్తార్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వాజ్ పేయ్ సంస్కారణాలు దేశ ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు

### - బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు విపుల్ జైన్

**సూర్య కామారెడ్డి**



వాజ్ పేయి దేశంలో తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశ ఆర్థిక అభివృద్ధికి ఎంతో తోడ్పాటు అందించాయని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు విపుల్ జైన్ అన్నారు. బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో బిజెపి జిల్లా కార్యాలయంలో వాజ్పేయి వందోవ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటల్ బిహార్ వాజ్పేయి భారతదేశ 21వ శతాబ్దానికి రూపశిల్పి అని కొనియాడారు. కాంగ్రెస్ ఆధిపత్యం పతనానికి ప్రత్యామ్నాయంగా నాయకత్వం వహించడం బిజెపికి ఆయన చేసిన సహకారం పునాది అని అన్నారు. 1998లో వాజ్పేయి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు 9 ఏళ్లలో నాలుగు సార్వత్రిక ఎన్నికలతో దేశం రాజకీయ అస్థిరతను ఏదోర్కొంటుందని ఆయన అన్నారు. సుస్థిరమైన సమర్థవంతమైన ప్రభుత్వాన్ని అందించడానికి వాటిపై ఆటుపోట్లను మార్చారంటు గుర్తు చేశారు. వాజ్పేయి పాలన అనేక రంగాలపై దీర్ఘకాలిక ప్రభావం చూపిందని మోడీ అన్నారు సాంకేతిక పరిజ్ఞానాన్ని సామాన్య పౌరులకు అందుబాటులోకి తీసుకురావడం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కం కమ్యూనికేషన్ల ప్రపంచంలో ఒక పెద్ద ఎత్తుకు భారతదేశం పొడువు వెడల్పులకు స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్టును ప్రారంభించడం ఉదాహరణలు అని అన్నారు. వాజ్పేయి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సాంఘిక సంక్షేమ పథకాలైన సర్వ శిక్ష అభియాన్ తో పాటు ఆధునిక విద్యను అందరికీ అందుబాటులోకి తీసుకురావడాన్ని వాజ్పేయి చలవేనని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షులు ఆకుల భరత్ కుమార్ బిజెపి నాయకులు నీలం చిన్న రాజులు లక్ష్మారెడ్డి నరేందర్ రెడ్డి అంజల్ రెడ్డి నరేందర్ మోటూరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ కూల్చివేత

### తండావాసుల ఆందోళన

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలం ఆరెపల్లి తండాలో నిర్మాణంలో ఉన్న కమ్యూనిటీ హాల్ను మాజీ ప్రజా ప్రతినిధి ఫిర్యా కూల్చివేయడంతో తండావాసుల బుధవారం ఆందోళన చేశారు. 2018 లో మాజీ ప్రజా ప్రతినిధి ఫిర్యా తన సొంత 3 గుంటల స్థలాన్ని కమ్యూనిటీ హాల్ కు ఇచ్చాడు. అయితే ప్రస్తుతం కూలగొట్టడంతో తండావాసులు ఆగ్రహం వ్యక్తంచేశారు. యధావిధిగా కమ్యూనిటీ హాల్ భవనాన్ని నిర్మించి ఇవ్వాలని రాజంపేట పీఎస్ లో ఫిర్యాదు చేశారు..

## ఘనంగా మండలంలో క్రిస్మస్ వేడుకలు

**సూర్య రెంజల్**



మండలంలోని నీలా క్యాంప్ వీరన్న గుట్ట, దూపల్లి, బాగేపల్లి, తాడిబిలోలి గ్రామాలలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం నుండి చర్చిలలో ప్రార్థనలతో ప్రారంభం చేయగా, ఫాదర్ సందేశాలతో క్రైస్తవ సోదరీ,సోదరీమణులకు ఆశీర్వదించారు. క్రిస్మస్ సందర్భంగా ఆయా చర్చలలో కేకులను కట్ చేసి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. నీలా క్యాంప్ చర్చిలో ప్రత్యేక ఎస్సై సాయన్న తో కేకులు కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆయా చర్చిల ఫాదర్ లు , కాంగ్రెస్ నాయకులు ఎంఎల్ రాజు, కార్తీక్, కిరణ్, ఆబ్బు, మహిళలు క్రైస్తవ సోదరులు, సోదరీమణులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని వాజ్ పేయి జయంతి

**సూర్య, బీర్కూర్**



బీర్కూర్ మండల కేంద్రంలో బుధవారం రోజు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి 100వ జయంతిని నిర్వహించారు. మండల బిజెపి నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బీర్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు నాగేళ్ల సాయికిరణ్, యోగేష్ , బస్వరాజ్ ,బిరుగొండ,సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.